క్లుప్తంగా

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

హనుమంతునిపాడు: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం కొండారెడ్డిపల్లి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టి, విధి నిర్వహణల రికార్డులు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల రికార్డులు, ప్రభుత్వ సేవా సర్వీస్ రికార్డులు పరిశీలించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పోషకాహారం ఆవశ్యకతను వివరిస్తున్న సూపర్‌వైజర్ పద్మజ

పామూరు: గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు ప్రభుత్వం అందిస్తున్న పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ అన్నారు. శుక్రవారం కంబాలదిన్నె సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. బియ్యానికి బదులుగా ముడిధాన్యాలను వినియోగించుకోవాలని వాటిలో శక్తి, విటమిన్‌లు అధికంగా అందుతాయని వాటిలో రసాయనాల కల్తీ ఉండదన్నారు. ఎంపీటీసీ నీలం రమణమ్మ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వార్డుల్లో పర్యటించిన చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం పర్యటించారు. డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో పారిశుద్ధ్య చర్యలు చేయించారు. నీరు నిల్వ ఉన్న చోట ఫినాయిల్, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుపతయ్య, నాగూర్‌బీ, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

393 పొగాకు బేళ్లు కొనుగోలు

కనిగిరి రూరల్: స్థానిక టుబాకో వేలం కేంద్రంలో శుక్రవారం 413 పొగాకు బేళ్ల కొనుగోలు జరిగినట్లు వేలం నిర్వహణ అధికారి పీకే వీరభద్రాస్ తెలిపారు. ఇమ్మడి చెరువు క్లస్టర్ నుంచి మొత్తం 413 పొగాకు బేళ్లు రాగా, అందులో 393 బేళ్ల కొనుగోలు జరగ్గా, 20 బేళ్ల తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. 9 కంపెనీలు పాల్గొనగా, కేజీ పొగాకు గరిష్ట ధర రూ 200లు పలుకగా, కనిష్ట ధర రూ. 170, సరాసరిధర రూ. 188.21లు పలికినట్లు అధికారులు వెల్లడించారు.

కనిగిరి సీఐగా శివ రామకృష్ణారెడ్డి



బాధ్యతలు స్వీకరించిన సీఐ రామకృష్ణారెడ్డి

కనిగిరి రూరల్: నూతన సీఐగా శివరామకృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కనిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన పాపారావు ఒంగోలు వీఆర్‌కు వెళ్లారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డిని సర్కిల్ పరిధిలోని ఎస్సైలు మర్యాద పూర్వకంగా కలిశారు.

భారీగా పన్ను వసూళ్లు



మున్సిపాలిటీకి 60 లక్షల పన్ను చెల్లించిన రాఘవ మల్టీప్లెక్స్ నిర్వాహకులు శ్రీనివాసరావు

కందుకూరు అర్బన్: ఆర్థిక సంవత్సరం గడువు ముగింపు వరకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక బృందాలతో ప్రజలకు అవగాహన కలిగించి కందుకూరు మున్సిపాలిటీ రావాల్సిన పన్నులు పెద్ద మొత్తంలో వసూళ్లు చేశామని కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. మున్సిపాలిటీకి గత 2015 నుంచి పన్ను బకాయి ఉన్న ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలకు సంబంధించిన రూ. 2.2 కోట్లును చెల్లించినట్లు చెప్పారు. రాఘవ మల్టీప్లెక్స్ ప్రస్తుత ప్రొప్రైటర్ చుండి శ్రీనివాసరావు రూ. 60 లక్షల చెల్లించారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ మాఫీ శుక్రవారంతో ముగిసిందని, పట్టణంలో 90 శాతం మంది పన్నులు చెల్లించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సంక్షేమంలో అక్క చెల్లెమ్మలకు ప్రత్యేక స్థానం

● వైఎస్సార్ ఆసరా ఉత్సవాల్లో ఎమ్మెల్యే బుర్రా



హెచ్‌ఎంపాడులో ఆసరా చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: మహిళల సంక్షేమానికి మహిళల సాధికారతకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని టీటీడీ పాలక మండలి సభ్యులు స్థానిక ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన ఆసరా వారోత్సవాలు వెలుగు ఏపీఎం నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా వైఎస్సా ఆసరా రూ. 2.54 కోట్లు చెక్‌ను ద్వాక్రా మహిళలకు అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు గొర్రె పిల్లను పాడుపు గ్రూపు సభ్యులకు అందజేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ స్థాయిలో మూడు విడతలుగా రూ. 82 కోట్లు ఆసరా సొమ్ము లభించిందన్నారు. హనుమంతునిపాడు మండలానికి మూడో విడత రూ. 2.54 కోట్లు జమ అయ్యాయన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కులం, మతం, పార్టీ రాజకీయం లేకుండా ప్రతి పేదవానికీ 28 సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, వివిధ విభాగాల నేతలు భవనం క్రిష్టారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, మల్లెబోయిన గంగరాజు, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, కత్తి రాజారావు, డి.పిచ్చిరెడ్డి, మద్ది తిరపతయ్య, కత్తి బుజ్జి, సీసీ జిలాని, రుద్రపాటి శోభ, కొదమల బెంజి, కాస్తాల బేబి, ఏరువ వెంకటరెడ్డి,ర నాగార్జునరెడ్డి, రాజు, కలుకూరి చిన్న, తహసీల్దార్ ఎస్. హరిబాబు, ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు, వెలుగు కోఆర్డినేటర్ కత్తి కల్యాణ్, ఏపీఎం నాగేశ్వరావు పాల్గొన్నారు.

పేద వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కనిగిరి రూరల్: ప్రభుత్వ పథకాలను, రాయితీలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మత్స్య సంపద యోజన పథకం కింద మంజూరైన ద్విచక్ర వాహనాలను లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక వైఎస్సార్ భవన్ వద్ద పంపిణీ చేశారు. పీఎంఎంఎస్‌వై కింద 2022కు మంజూరైన రెండు ద్విచక్రవాహనాలు, ఐస్ బాక్స్‌లను రాపూరి బాలకృష్ణ, పొట్లూరి బ్రహ్మయ్యకు అందచేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ జి. రాములు, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్లు దాసరి మురళి, పి. అరుణోదర్, మాలీ, శ్రీహరి రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, కంటు గురవయ్య, జానీ, మల్లెల యాకోబు, గంగరాజు యాదవ్, ఫీల్డ్ మేనేజర్ చంద్ర శేఖర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, అట్లా రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభి షేకం చేస్తున్న ఎమ్మెల్యే ద్వాక్రా సభ్యులు

జగనన్న పాలనలోనే పేదలకు భరోసా

హనుమంతునిపాడు: పేదలకు ఆర్థిక భరోసా దక్కాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీటీడీ పాలక మండల సభ్యులు స్థానిక ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయంలో జరిగిన జగనన్నే మా భవిష్యత్ ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ లోపు మండలంలో ప్రతి ఇంటికి తిరిగి పూర్తి చేయాలన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, కొదమల బెంజి, మద్ది తిరుపతయ్య, శ్యామల సాంబిరెడ్డి, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మల్లెబోయిన గంగరాజు, క్రిష్టారెడ్డి, కత్తి రజారావు, ఏరువ వెంకటరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, కోటపాటి మోహన్‌రెడ్డి, రుద్రపాటి రాజు, కలుకూరి చిన్న పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి కృషి

పీసీపల్లి, (కనిగిరి రూరల్): మహిళా అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని ఐకేపీ కార్యాలయంలో ఎంపీపీ అత్యాల జఫన్య అధ్యతన ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ లక్ష్మీకాంతం రెడ్డి, జి. బొర్రారెడ్డి, ఓకే రెడ్డి, సుదర్శన్, వెంకట్రావు, ఎస్కే అబ్దుల్ కరీం, పాలు జయరాంరెడ్డి, పులి వెంకటేశ్వరరెడ్డి, ఏరువా నర్సింహ, మహేష్ నాగ్, ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, తాళ్లూరు మరియమ్మ, నజీర్ పాల్గొన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



ద్విచక్రవాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

ఇఫ్తార్ విందుకు హాజరు

కనిగిరి రూరల్: రంజాన్ మాసం పురస్కరించుకుని విశ్రాంత ఎంఈఓ ఎస్కే మస్తాన్‌వలి ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎస్కే అబ్దుల్ లతీఫ్, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, వైఎస్సార్ సీపీ నాయకులు ఖాశింసా, మదార్‌వలి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

కనిగిరి రూరల్: సచివాయల కన్వీనర్లు, గృహ సారథులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటింటికీ వివరించాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం రాత్రి జేసీఎస్ మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశం రంగనాయకులరెడ్డి అధ్యక్షతన స్థానిక వైఎస్సార్ భవనలో జరిగింది. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, రామన తిరుపతిరెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, వేల్పుల వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాష, కొల్ల సుబ్రహ్మణ్యం,సి సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, ఎస్కే జిలాని, జానీ, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, టి. సుజాతరెడ్డి, ఖాజా మన్సూర్, పెన్నా ఏడుకొండలు, రామనబోయిన శ్రీను, దాసరి మురళి, ప్యారిజాన్, నాగూర్‌బీ, నాగేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంతోషమే జగనన్న ధ్యేయం



వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు ఆవిష్కరిస్తున్న వరికూటి అశోక్‌బాబు

● వైఎస్సార్ సీపీ నియోజవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు(సింగరాయకొండ): పేదలు సంతోషంగా జీవించేలా చూడటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి మండలాల ద్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వరికూటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ.. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా ఆసరా సొమ్ము విడుదల చేస్తూ అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా కొండపి నియోజకవర్గానికి రూ.50.06 కోట్లు విడుదలయ్యాయని, జిల్లాలో అత్యధిక లబ్ధి పొందిన నియోజకవర్గాల్లో కొండపి మొదటి స్థానంలో ఉందన్నారు. సింగరాయకొండ మండలంలో రూ.10.06 కోట్లు, జరుగుమల్లి రూ.8.58 కోట్లు, టంగుటూరు మండలంలో ద్వాక్రా మహిళలకు రూ.11.52 కోట్లు ఆసరా పథకం కింద విడుదలయ్యాయని వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే ఈనాడు, తోక పత్రిక మాత్రం రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని విష ప్రచారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. తన తల్లి కోటమ్మ చనిపోతే ఆమెకు నివాళులర్పించి, సామాన్యుడిని అయిన నన్ను పరామర్శించడానికి స్వాక్షాత్తు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తే అది జీర్ణించుకోలేని రామోజీరావు, తోక పత్రిక యజమాని అక్కసు వెళ్లగక్కారని ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి వస్తే కారుమంచి గ్రామాన్ని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారని రాయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. అంతేగాక కొంత మంది పరామర్శకు రాలేదని రాశారని, ఎవరైనా చనిపోతే వారి వద్దకు వెళ్లడానికి అందరూ ఆసక్తి చూపరని, వారి ఇబ్బందులు వారికుంటాయన్నారు. విషపు రాతలు మానుకోకపోతే రెండు పచ్చ పత్రికలకు కాలం చెల్లుతుందన్నారు. పచ్చ పత్రికలు రాసే విషపు రాతలను నమ్మవద్దని మహిళలకు సూచించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. వెలుగు ఏరియా కోఆర్డినేటర్ గుంజి రాంబాబు, ఏపీఎంలు ఘంటా శ్రీనివాసరావు, కె.జయరాజ్, భాగ్యలక్ష్మి, సింగరాయకొండ, జరుగుమల్లి, పొన్నలూరు ఎంపీపీలు కట్టా శోభారాణి, బెల్లం నిర్మల, మాధవరావు, జెడ్పీటీసీలు మన్నం అరుణకుమారి, మాతంగి చంద్రలీల, బెజవాడ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, సర్పంచ్ మద్దిరాల మమత, ఎంపీటీసీలు కొమ్ము ప్రభుదాస్, బొడ్డు వాసంతి, సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్ భరత్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆనం సత్యన్నారాయణరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, బీసీడి ఉదయకుమార్, యన్నాబత్తిన చిన్నా, బెల్లం సత్యన్నారాయణ, జేసీఎస్ కన్వీనర్లు తన్నీరు సుబ్బారావు, టి.రామచంద్రయ్య, ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, పల్లాల శివకోటిరెడ్డి, ద్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సబ్సిడీపై టూవీలర్లు, ఐస్‌బాక్సులు



మోటారుసైకిళ్లు పంపిణీ చేస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు(సింగరాయకొండ): మత్స్య సంపదను విక్రయించుకునే వారికి మోటారుసైకిళ్లు, ఐస్ బాక్స్‌లను పీఎంఎంఎస్‌వై పథకం కింద సబ్సిడీపై అందజేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరికూటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒక్కోటి రూ.76,600 విలువైన మోటారుసైకిళ్లను 10 మంది లబ్ధిదారులకు ఐస్‌బాక్స్‌లతో సహా అందజేశారు. ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం, ఓసీలకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని వరికూటి పేర్కొన్నారు. సింగరాయకొండ మండలంలో నలుగురు, పొన్నలూరు మండలంలో నలుగురు, జరుగుమల్లి, టంగుటూరు మండలాల్లో ఒక్కొక్కరు చొప్పున మోటారుసైకిళ్లు అందుకున్నారు. మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉషాకిరణ్, సింగరాయకొండ మత్స్యశాఖాధికారి ఎస్‌వీఎస్ వర్షిణి, జెడ్పీటీసీ ఎం.అరుణకుమారి, మాతంగి చంద్రలీల, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వాకా బాల కృష్ణారెడ్డి, శ్రీహరిరెడ్డి, యన్నాబత్తిన చిన్నా పాల్గొన్నారు.

కనిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పిచ్చయ్య



నూతన కమిటీ

కనిగిరి రూరల్: కనిగిరి బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. కమిటీ అధ్యక్షునిగా పాశం పిచ్చయ్య, సెక్రటరీగా యరజర్ల బాలనారాయణ, ఉపాధ్యక్షులుగా శీలం మాలకొండారెడ్డి, జాయింట్ సెక్రటరీగా అచ్యుత సుబ్బారావు, కోశాధికారిగా బుర్రి శ్రీనివాసులు, ఈసీ సభ్యులుగా సయ్యద్ షాహీద్ మొహమ్మద్, మాసిపోగు చంద్ర బాబులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది చింతంగుంట్ల సాల్మన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ పని చేస్తానన్నారు.

ఉపాధి సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై పీడీ ఆగ్రహం



వెలిగండ్లలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి

పీసీపల్లి (సీఎస్‌పురం): ఉపాధి హామీ పథకం సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై డ్వామా పీడీ కె. శీనారెడ్డి ఆగ్రహం వ్యక్తం జేశారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం, రికార్డులు అప్‌గ్రేడ్ చేయడంలో నిర్లక్ష్యం, చేసిన పనులను తెలిపే నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం మీరంతా ఏమి చేస్తున్నారంటూ మండి పడ్డారు. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకంలో జరిగిన రూ 14.65 కోట్లు పనులకు సంబంధించి విచారణ చేట్టారు. అంబుడ్స్‌మెన్ అధికారి ఎస్.కె మీరావళి, డీపీఓ వెంకటస్వామి, ఏపీడీ భాస్కర్ రావు, డీఆర్‌డీఏ ఏపీడీ వరప్రసాద్, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఏపీఓ సుబ్బారావు, జేఈ మల్లికార్జున పాల్గొన్నారు.

వెలిగండ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉపాధి హామీ ప్రజావేదిక నిర్వహించారు. 2021–22 సంవత్సరంలో 17 కోట్ల 93 లక్షల ఉపాధి పనులు జరిగాయి. పనులపై ప్రజావేదికలో చర్చించారు. పీడీ శీనారెడ్డి మాట్లాడుతూ ప్రతి కూలీకి పనులు కల్పించాలన్నారు. ఎంపీడీఓ టి. సుకుమార్, ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, వై. నాగూర్ యాదవ్, టి. దేవసహాయం, ఏపీడీ భాస్కర్‌రావు, పీఆర్‌ఏఈ బి. బ్రహ్మయ్య, ఏపీఓ సుబ్బారావు, డీపీఓ టి. వెంకటస్వామి, అంబుడ్స్‌మెన్ మీరావలి పాల్గొన్నారు.

64 మంది విద్యార్థులకు అట్టల పంపిణీ



పదో తరగతి విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న దాతలు

హనుమంతునిపాడు: దాతల సాయం అభినందనీయమని హెచ్‌ఎం కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 64 మంది పదో తగతి బాల బాలికలకు స్థానికుడు ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి షేక్ బాబన్నా, తండ్రి షేక్ గౌస్‌మొహిద్దీన్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష రాసే అట్టలు, పెన్నులు, పరీక్ష సామగ్రి అందజేశారు. అసిస్టెంట్ హెచ్‌ఎం బొప్పరాజు సుబ్బారావు, ఉపాధ్యాయులు నాగయ్య, రామయ్య, బ్రహ్మయ్య, గౌస్ బాష, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ తదితరులున్నారు.

పామూరు: మండలంలోని కంభాలదిన్నె, లక్ష్మీనరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు దాతలు పరీక్ష సామగ్రి అందజేశారు. శుక్రవారం ఒంగోలు హర్షిణి జూనియర్ కళాశాల ప్రతినిధి కంబాలదిన్నె, లక్ష్మీనరసాపురం పాఠశాలల్లో పాఠశాల హెచ్‌ఎం సయ్యద్ ఇసాక్, సిద్దమూర్తి లక్ష్మీరెడ్డి చేతులమీదుగా ప్యాడ్, జామెంట్రీ అందజేశారు. పి.వి.క్రిష్ణమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పామూరు: విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న హుసేన్‌రెడ్డి, నాయకులు

పామూరు: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. మండలంలోని ఇనిమెర్ల గ్రామానికి చెందిన ఓబులాపురం జార్జ్, పామూరుకు చెందిన మరికొందరికి సంబంధించి మొత్తం రు.1.07 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను హుసేన్‌రెడ్డి, నాయకులు అందజేశారు. ఇనిమెర్ల సర్పంచ్ సిద్దమూర్తి లక్ష్మినారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, జొన్నలగడ్డ గోవిందయ్య, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, శ్రీరాం శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలి



మాట్లాడుతున్న జేడీఏ శ్రీనివాసులు

జాళ్లపాలెం(కొండపి): విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులకు సామాజిక బాధ్యత నిధి నుంచి కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, కొండపిలోని మన గ్రోమోర్ ఆధ్వర్యంలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లను శుక్రవారం జేడీఏ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భువనగిరి సత్యన్నారాయణ, ఎంపీటీసీ సుబ్బారావు, ఏడీఏ నిర్మలకుమారి, ఏఓ వి.రాము, ఎంఈఓ సురేఖ, కోరమాండల్ జోనల్ మేనేజర్ సురేష్, జోనల్ హెచ్‌ఆర్ షణ్ముఖరావు, ఏరియా మేనేజర్ నరేష్, ఆర్‌ఏసీ వసంత్, గ్రోమోర్ మేనేజర్ ప్రసాద్, ఫీల్డ్ మేనేజర్ ఏడుకొండలు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనివ్వాలి



దుగ్గిరెడ్డిపాలెంలో తల్లులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

మర్రిపూడి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వాలని పొదిలి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.సుచరిత సూచించారు. మండలంలోని దుగ్గిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని నిర్వహించారు. మునగాకు, చిరుధాన్యాలతో కలిగే ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించారు. మర్రిపూడి క్లస్టర్ పరిధిలోని కార్యకర్తలు, తల్లులు, చిన్నారులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయానికి శంకుస్థాపన

సింగరాయకొండ: స్థానిక అమృత బీఈడీ కాలేజీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భ్రమరాంబ, మల్లికార్జునస్వామి దేవస్థానానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. పూజా కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఆలయ ట్రస్టు కమిటీ సభ్యులు జెట్టి చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

గుడ్లూరు: మండలంలోని కర్లపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. సర్పంచ్ చాపల రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఇంగ్లిషులో బోధిస్తున్నందున తల్లిదండ్రులు వేలాది రూపాయలు పాఠశాలలకు పంపించాల్సిన అవసరం లేదన్నారు.

పేదలకు నిరంతరం వైద్య సేవలు



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు, వైద్యులు

సింగరాయకొండ: పేదలకు నిరంతరం వైద్య సేవలు అందేలా వైద్యులు కృషి చేయాలని ఎంపీపీ కట్టా శోభారాణి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఆస్పత్రి అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సూచించింది. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, తహసీల్దార్ సీహెచ్ ఉష, గ్రామ సర్పంచ్ తాటిపర్తి వనజ, డాక్టర్లు చైతన్యకృష్ణ, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల సమస్యలపై సజ్జలకు వినతి

టంగుటూరు(సింగరాయకొండ): బీసీ సమస్యలను ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి వివరించినట్లు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల రామారావు తెలిపారు. తాడేపల్లిలో సజ్జలను కలిసి వినతిపత్రం అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు.